

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 27 | మార్చి | 2026 ◆ పేజీలు : 5

# రూ.560 కోట్లతో తెలంగాణ ప్రభుత్వం భద్రాద్రి అభివృద్ధి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

- ఏ ఒక్కరి చేతిలో పార్టీ బందీగా లేదు... డీసీసీ అధ్యక్షుడు సత్యనారాయణ



**నేలకొండపల్లి, మార్చి 26 ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం భద్రాచలం దేవాలయం ను రూ.560 కోట్ల తో అభివృద్ధి చేస్తుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలం లోని కోరట్లగూడెం లో

మిగతా 2 లో...

# కరెంటు వైర్లు షిఫ్టింగ్ కి నిధులు మంజూరు చేయండి... ఎమ్మెల్యే రాగమయి

- గిరిజన గ్రామాలకు పాస్ బుక్స్ మంజూరు చేయించండి
- అసెంబ్లీలో పలు సమస్యలపై ప్రస్తావించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి మార్చి26(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో క్వశ్చన్ అవర్ సమయంలో వైద్య విధాన పరిషత్ 2026 బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం లో ఉన్న ఆసుపత్రిలో ఉన్న సమస్యలను సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ బిల్లు ప్రవేశపెట్టినందుకు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రికి,అలాగే సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బిల్లు ప్రవేశ పెట్టడం ద్వారా అత్యధిక రోగులకు మెరుగైన సేవలు చేయటం జరుగుతుందని, నియోజకవర్గంలో మూడు వైద్య విధాన పరిషత్ సిహెచ్సిలు ఉన్నాయని, అందులో మూడు కొత్త బిల్డింగ్స్ నిర్మాణం పూర్తయిందని ఒకటి 100 బెడ్లు,30 బెడ్లు, 50 బెడ్లలతో తయారై ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, కాకపోతే కావాల్సినంత ఇన్ఫ్రాక్చర్,స్పెషలిస్ట్ డాక్టర్లు లేరని,దాని వలన ప్రారంభించడానికి ఇబ్బంది పడుతున్నామని, కల్లూరు సిహెచ్సిలో కేడర్ స్ట్రెంత్ అనేది లేదు,ఇప్పుడున్న డాక్టర్స్ కూడా అంతా కాంట్రాక్ట్ బేసిస్,లేదంటే వేరే హాస్పటల్ నుంచి తీసుకు వస్తున్నామని,ఈ విషయాన్ని తమరు గమనించి,అతి త్వరలో మంత్రి గారు మాకు కేడర్ స్ట్రెంత్ ఇచ్చి,అలాగే 100 బెడ్స్ హాస్పిటల్ సిటీ ఎమ్మారై,కూడా ఇస్తే పేషెంట్లకు ఎక్కువ సర్వీస్ ఇవ్వటం జరుగుతుందని, కాబట్టి కొంతమంది డాక్టర్స్ వాళ్ళ డిప్యూటేషన్ మీద వాళ్ల సొంత గ్రామాలకు ఖమ్మం వెళుతున్నారు కాబట్టి, సత్తుపల్లి ఇంటీరియర్ ఏరియా, రూరల్, ట్రైబల్ ఏరియా కలిసి ఉంటుంది, కాబట్టి వారికి ఇన్సెంటివ్ ఇచ్చి మామూలు ప్లేన్ ఏరియా కంటే కూడా ఇక్కడ పని చేసే వాళ్లకు ఇన్సెంటివ్ ఇచ్చి పని చేయించాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో గ్రామాలు, గ్రామపంచాయతీలు, జనాభా పెరిగిందని,పవర్ పోల్స్ మిడ్ పోల్స్ ,ఇంటిపై 11 కేవీ వైర్లు ఉంటున్నాయని, అనేక ప్రమాదాలు కూడా జరిగినాయని ,వాటి షిఫ్టింగ్ కు నిధులు మంజూరు చేయాలని తెలియజేశారు. పెనుబల్లి మండలంలో గల తాళ్లపెంట ఏరియా, బ్రాహ్మల కుంట ఏరియాలలో సర్వేనెంబర్ 365,625లలో సుమారు 2000 ఎకరాలకు తెలంగాణ పాస్ బుక్స్ రావాలని, ఆ భూమిని ఎంజాయ్మెంట్ సర్వే చేసి పాసుబుక్కులు ఇస్తే వారు కూడ, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులై ,సద్వినియోగం చేసుకుంటారని కోరారు. గ్రామాల్లోని ఉపాధి హామీ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్ కొరత ఉందని,వారిని నియామకం చేస్తే పనులు సక్రమంగా జరుగుతాయని విజ్ఞప్తి చేశారు.



# వైరా నూతన పురపాలక మొదటి బడ్జెట్ సమావేశం

- మీడియా పట్ల కమిషనర్ తీరు అభ్యంతరకరం..

**ఖమ్మం వైరా మార్చ్ 26 ప్రజా జ్యోతి** వైరా పురపాలక మొదటి బడ్జెట్ సమావేశం చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ అధ్యక్షతన గురువారం కార్యాలయంలో జరిగింది. మొదట చైర్పర్సన్ ప్రసంగించిన అనంతరం 2026 – 2027 సంవత్సరానికి గాను ఆర్థిక బడ్జెట్ రాబడి, వ్యాయాన్ని, మున్సిపల్ కి వస్తున్న ఆదాయం ఎంత, అభివృద్ధికి ఖర్చు చేస్తున్న వ్యాయమెంత అనే వివరాలను కౌన్సిల్ సభకి చదివి వినిపించారు. ప్రతులను ప్రతి కౌన్సిలర్ కి ఇచ్చి ఆర్థిక బడ్జెట్ మీద సలహాలు సూచనలు ఇవ్వాలని తెలియజేశారు. తర్వాత కమిషనర్ గురిలింగం మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులు సూచనలు సలహాలు ఇస్తున్నప్పుడు వీడియోలు తీయవద్దని మీడియాకి ఆంక్షలు పెట్టారు. రాసుకోవడానికి మాత్రమే పర్మిషన్ ఉందని, వీడియోలు తీయడానికి పర్మిషన్ లేదని అన్నారు. అందుకు విలేకరులు మమ్మల్ని ఉండమంటారా, వెళ్ళమంటారా అని అడిగారు. అందుకు బదులిస్తూ వెళ్లిపోండి అని అన్నారు. దాంతో కొంతమంది విలేకరులు బయటికి వెళ్లిపోయారు. కొంత మంది అక్కడే ఉండి కమిషనర్ తో వాదన చేశారు. చట్టసభలైన అసెంబ్లీ, పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే

మిగతా 2 లో...

# కిడ్నీ రోగులకు డయాలసిస్ వరం లాంటిది

- సి హెచ్ వినోద్ పాల్, డయాలసిస్ ఇన్చార్జి
- డయాలసిస్ సెంటర్లో మెరుగైన వైద్య సేవలు
- ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ నారాయణన్



**సత్తుపల్లి మార్చి26 (ప్రజాజ్యోతి)** ఖమ్మం ఉమ్మడి జిల్లాలో మూత్ర పిండాల బాధితులు ఏటా పెరుగుతున్నారు. మధుమేహం, పొగ, మద్యం అధికంగా తాగడం, ఫ్లోరైడ్ నీరు, ఆహార నియమాలు పాటించకపోవడంతో సమస్య లు తలెత్తుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. మూత్ర పిండాల సమస్యలను సకాలంలో గుర్తించక పోవడంతో,డయాలసిస్ వరకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. రాళ్లు, ఇన్ఫెక్షన్లను ముందే గుర్తిస్తే నెఫ్రాలజిస్టులు అందించే చికిత్సలతో బాధితులు బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కిడ్నీ లు పాడై డయాలసిస్ చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడేవారికి సత్తుపల్లి కేంద్రంలోని ప్రభుత్వ డయాలసిస్ సెంటర్ వరంగా మారింది. తెల్లకార్డు ఉంటే చాలు,ఆరోగ్యశ్రీ పథకం కింద సేవలందిస్తున్నారు. 5+5 యూనిట్లతో సెంటర్ లతో సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ ఆవరణలో

మిగతా 2 లో...

# రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి మార్చి26(ప్రజా జ్యోతి)** రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ హైదరాబాద్ తాజ్ కృష్ణ హోటల్ లో మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆమె పుష్ప గుచ్చం అందించి, ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## కిడ్నీ రోగులకు డయాలసిస్ వరం లాంటిది




(మొదటి పేజీ తరువాయి...)

డయాలసిస్ సెంటర్ను 10 యూనిట్లతో ప్రారంభమైంది.

సత్తుపల్లి లో 2017 సెప్టెంబర్ 31 నుంచి డయాలసిస్ సేవలు మొదలయ్యాయి. సెంటర్ ప్రారంభించిన నాటి నుంచి వేల మందికి ఆరోగ్యశ్రీ పథకం కింద డయాలసిస్ సేవలు అందిస్తున్నారు. ఇప్పటికే 45 మందికి సేవలు అందిస్తుండగా మరో 30 మందికి సేవలు అందించేందుకు సెంటర్ సిద్దం గా ఉంది.

**ప్రభుత్వాసుపత్రిలోనే సురక్షితం**

ప్రభుత్వాసుపత్రి డయాలసిస్ సెంటర్లో కిడ్నీ బాధితులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. డయాలసిస్ లో వినియోగించే డయాలైజర్ అనే పరికరం అత్యంత ప్రధానమైనది. ఈ పరికరాన్ని ప్రైవేటు సెంటర్లలో నాలుగైదు సార్లు వాడుతారు. కానీ ప్రభుత్వ సెంటర్లో ఒక పేషెంట్ కు ఒకసారి మాత్రమే వినియోగిస్తారు. దీంతో పేషెంట్లు ఇన్ ఫెక్షన్ బారిన పడకుండా ఉండే అవకాశం ఉంది.ఇబ్బందుల్లేకుండా సేవలు కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎంత మంది డయాలసిస్ కోసం. వచ్చినా,సేవలు అం. దిస్తున్నాం. సరిపడా టెక్నీ షియన్లు, వసతులు కల్పిస్తూ ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా చర్యలు చేపడుతున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా దర కాస్తు చేసుకుంటే సేవలందిస్తాం. సి హెచ్ వినోద్ పాల్ , డయాలసిస్ ఇన్చార్జి ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సమయాన్ని,వ్యయాన్ని కాపాడుకోవచ్చని తెలియజేశారు.

## మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

- **సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా**



**చింతకాని మర్చి 26ప్రజా జ్యోతి** మద్దతు ధర ప్రకటించాలి ఎటువంటి షరతులు లేకుండా ప్రతి గింజ కొనుగోలు చేయాలి.. ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి ఎమ్మార్వో బాబ్జి ప్రసాద్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్వో పై అధికారులకు తెలియపరచి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నాగేశ్వర రావు మధిర డివిజన్ కార్యదర్శి మదుపల్లి గోపాలరావు సీనియర్ నాయకులు వత్సవాయి రాములు మద్దిని బసవయ్య రౌతు అప్పారావు మదుపల్లి కిరణ్ తోటకూరి వెంకట నరసయ్య బల్లి వీరయ్య మాదిలేని రవి గడ్డం కోటేశ్వరరావు దేశబైన ఉపేందర్ నక్కన బోయిన శాంతారావు సిపిఎం పార్టీ మండల కమిటీ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు



# రూ.560 కోట్లతో తెలంగాణ ప్రభుత్వం భద్రాద్రి అభివృద్ధి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...గత ప్రభుత్వం శ్రీరాముని ని పూర్తిగా విస్మరించారని అన్నారు. సీఎం రేవంత్రెడ్డి, జిల్లా మంత్రుల ప్రత్యేక దృష్టితో రూ.560 కోట్ల తో దశల వారీగా అభివృద్ధి చేస్తుందని అన్నారు. గత పదేళ్ల లో బీఆర్ఎస్ చేయలేని అభివృద్ధిని రెండున్నర ఏళ్లలో చేస్తుంటే జీర్ణించుకోలేక ఆవాకులు, చీవాకులు పేలుతున్నారని అన్నారు. ఒక్క ఇంటిని, ఒక్క తెల్లరేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ నాయకులను ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు. లక్షల కార్డులను మంజూరు చేసి ప్రతీ ఒక్కరికి సన్నబియ్యం ను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ దక్కుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఏదైనా రిస్క్ జరిగితే రూ.5 లక్షలు ప్రభుత్వం బీమా ఇస్తుందని అన్నారు. రాబోయే రోజులలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలకు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాట్లాడారు... కాంగ్రెస్ ఏ ఒక్కరి చేతిలో బందీగా లేదన్నారు. కష్టపడ్డ ప్రతీ ఒక్కరిని ప్రభుత్వం గుర్తింపు ఇస్తుందన్నారు. సంఘటన, సృజన్ అభియాన్ లో భాగంగా పార్టీకి కట్టుబడి ఉన్న వారికి పదవులు ఇస్తున్నామని అన్నారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు " సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు బూత్, మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ లో పార్టీ నిర్మాణం పై శిక్షణా తరగతులు జరపనున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా నాయకులు దుర్గా ప్రసాద్, కొడాలి గోవిందరావు. వెంకన్న, భద్రయ్య, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, రేగూరి వాసవి, నంబూరి రామారావు, కొత్తపల్లి సుబ్బయ్య, కడియాల నరేష్, పాకనాటి కన్నారెడ్డి, మార్తి కోటి, నల్లాని మల్లిఖార్జునావు, వివిధ పంచాయతీల సర్పంచ్ లు బోయిన వేణు, కట్టెకోల నాగార్జున, దుడ్డెల పవన్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# వైరా నూతన పురపాలక మొదటి బడ్జెట్ సమావేశం



(మొదటి పేజీ తరువాయి...)

మీడియాకి అనుమతులు ఉన్నాయని, లైవ్ ద్వారా అసెంబ్లీ పార్లమెంటు సమావేశాలు నిర్వహిస్తున్న విషయం గ్రహించాలని విలేకరులు గుర్తు చేశారు. బడ్జెట్ సమావేశం అంటే ప్రజల ఆస్తిని సక్రమంగా ఖర్చు చేస్తున్నారా లేదా, అవినీతి లేకుండా అభివృద్ధి జరుగుతుందా లేదా అనే విషయాన్ని చర్చిస్తారు. ఆ విషయాలన్నీ కూడా పత్రికల ద్వారా మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయడం పత్రికల కర్తవ్యం అధికారుల తీరు మంచిగా ఉంటే పత్రికలు మంచినే రాస్తాయి, ఎక్కడైనా తప్పులు దొర్లితే వాటిని ఎత్తిచూపటం కూడా మీడియా బాధ్యత. పొరపాట్లు జరిగితే వాటిని గుర్తు చేస్తూ వార్తలు రాసినప్పుడు సరిదిద్దుకొని మరో తప్పు జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవడం కోసం మీడియా పని చేస్తుంది. వ్యక్తిగతంగా అధికారుల పైన పనిగట్టుకొని అసత్య వార్తలు ప్రచురించరు. నిజమైన విలేకరి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అధికారులను మేల్కొల్పే వార్తలు మాత్రమే రాస్తారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తారు. మీడియా విశాలమైన భావ స్వేచ్ఛతో పాటు వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ గా తన పాత్ర పోషిస్తుంది. కోర్టు, చట్టం, బ్యూరోక్రసీ, పత్రిక రంగం ఈ ఫోర్త్ ఎస్టేట్ సమాజానికి నాలుగు స్తంభాలుగా ఉన్నాయని కమిషనర్ తీసుకోవాల్సిన అవసరం ఉంది. గత కమిషనర్ వేణు కాలంలో 54 లక్షల అవినీతి కుంభకోణం జరిగింది ఆ విషయంపైన ఉన్నతాధికారుల విచారణ జరిగింది. నిర్ధారణ కూడా అయింది. అయితే గురులింగం వచ్చిన తర్వాత కూడా అవినీతి ఆరోపణలతోనే కొన్ని పేపర్లలో వార్తలు వచ్చాయి వాటిని నివృత్తి చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ విషయాలన్నీ కూడా ప్రతిపక్ష కౌన్సిలర్లు చర్చ పెట్టే అవకాశం ఉంది కాబట్టి విలేకరులను బయటికి పొమ్మని చెప్పినట్టుగా ఇక్కడ కనిపిస్తుంది. కార్మికులకు దుస్తులకు కుట్టుకూలీ విషయంలో, ఓ ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్ ఇచ్చారనే విషయంలో తప్పు దొరలకపోతే నిర్భయంగా విషయాల్ని బహిర్గతం చేయాలి. అంతేగాని మొత్తం మీడియా మీద తన ఆక్రోషాన్ని చూపిస్తే ఉపయోగం లేదు. ఈ బడ్జెట్ సమావేశంలో వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# ఏప్రిల్ 1 నుండి తెలంగాణవ్యాప్తంగా చికెన్ షాపుల నిరవధిక బంద్

- **తెలంగాణ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పౌల్ట్రీ రంగంలో నెలకొన్న సంక్షోభం తెలంగాణ రాష్ట్రంలోని చికెన్ రిటైల్ వ్యాపారులు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా, తెలంగాణ చికెన్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. పౌల్ట్రీ కంపెనీలు రిటైలర్లకు ఇచ్చే కమిషన్ లేదా మార్జిన్ విషయంలో గత కొంతకాలంగా అనుసరిస్తున్న మొండి వైఖరి వల్ల సామాన్య వ్యాపారి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో, తమ డిమాండ్లు నెరవేరే వరకు ఏప్రిల్ 1వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపులను నిరవధికంగా మూసివేయాలని అసోసియేషన్ నిర్ణయించింది.

**ప్రధాన డిమాండ్లు,సమస్యలు**

**అశాస్త్రీయమైన మార్జిన్లు:** ప్రస్తుతం పౌల్ట్రీ కంపెనీలు ఇస్తున్న మార్జిన్ పెరిగిన షాపు అద్దెలు,కరెంటు బిల్లులు, కార్మికుల వేతనాలకు ఏమాత్రం సరిపోవడం లేదు.**నష్టాల్లో చిరు వ్యాపారులు:** చికెన్ ధరలు పెరుగుతున్నప్పటికీ, ఆ లాభం కేవలం కంపెనీలకే చెందుతోంది తప్ప, క్షేత్రస్థాయిలో కష్టపడే రిటైల్ వ్యాపారికి దక్కడం లేదు. **నిర్వహణ భారము:** గత ఐదేళ్లుగా ఖర్చులు రెట్టింపు అయ్యాయి, కానీ మార్జిన్లు మాత్రం పదేళ్ల క్రితం నాటివే కొనసాగుతున్నాయి.

**కంపెనీల ఏకపక్ష నిర్ణయాలు:** ధరల నిర్ణయంలో కానీ, తూకాల్లో కానీ కంపెనీలు అనుసరిస్తున్న విధానాలు వ్యాపారులను నష్టాల్లోకి నెట్టివేస్తున్నాయి.అసోసియేషన్ విన్నపం ఈ నిరసన కేవలం లాభాల కోసం మాత్రమే కాదు, వేల సంఖ్యలో ఉన్న చిరు వ్యాపారుల కుటుంబాల మనుగడ కోసం చేస్తున్న పోరాటం. కంపెనీలు దిగివచ్చి,గౌరవప్రదమైన,లాభదాయకమైన మార్జిన్ ఇచ్చే వరకు ఈ సమ్మె కొనసాగుతుంది.మేము వినియోగదారులను ఇబ్బంది పెట్టాలని ఈ నిర్ణయం తీసుకోవడం లేదు. కానీ, నష్టాలతో వ్యాపారం చేయడం సాధ్యం కానందున తప్పనిసరి పరిస్థితుల్లో ఈ బంద్‌కు పిలుపునిచ్చాం.అధ్యక్షులు,తెలంగాణ చికెన్ అసోసియేషన్.ప్రజలకు విజ్ఞప్తి ఈ బంద్ వల్ల సామాన్య ప్రజలకు కలిగే అసౌకర్యానికి మేము విచారం వ్యక్తం చేస్తున్నాము.


క్షేత్రస్థాయిలో కష్టపడే మా సమస్యలను అర్థం చేసుకుని,న్యాయమైన పోరాటానికి ప్రజలు,వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతున్నాము. ఏప్రిల్ 1 నుండి షాపులు తెరిచే ప్రసక్తే లేదని, ఈ విషయాన్ని గమనించి ప్రజలు ముందే తగిన ఏర్పాట్లు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ప్రభుత్వం, పౌల్ట్రీ యాజమాన్యాలు వెంటనే స్పందించి, చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో ఈ పోరాటం మరింత ఉధృతగా కొనసాగుతుందని అన్నారు.

# లక్ష్యానికి ముందే ఉత్పత్తి సాధించిన సింగరేణి రికార్డ్

- 7 రోజులు ముందే 144 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి
- అభినందనలు తెలియ జేసిన ఐఎన్టియుసి జనక్ ప్రసాద్, కోటేశ్వర రావు







**సత్తుపల్లి మార్చి26(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి ఏరియా జేవియర్ ఓపెన్ కాస్ట్ లో చరిత్ర తిరగరాసి,సింగరేణి ఉత్పత్తి విషయంలో మార్చి నెల ఆఖరికి 144 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి టార్గెట్ చేయాల్సి ఉంది.కానీ సత్తుపల్లి సింగరేణి కార్మికులు వారం రోజులు ముందుగానే ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేసి, రికార్డ్ సృష్టించిన ఘనత జేవిఆర్ఓసికి మాత్రమే దక్కిందని ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ ప్రసాద్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద, సునీల్ వర్మను కలిసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి లక్ష్యం పూర్తవటం సంతోషము అని, భద్రతతో కూడిన బొగ్గును ఉత్పత్తి చేసిన కార్మికుల అందరికీ పేరు పేరునా హృదయపూర్వక అభినందనలు తెలియజేసినారు. ముందు ముందు కూడా ఇదే స్ఫూర్తితో లక్ష్యాన్ని సాధిస్తూ, సింగరేణికి మంచి పేరు తీసుకురావాలని ఏరియా ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

## మధిర మండలం నవ శకం అధ్యక్షుడిగా కూరపాటి సురేష్



**మధిర ప్రజా జ్యోతి** మధిర మండల కేంద్రంగా నవ శకం , ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల,సమావేశం ఫౌండర్ ,రమేష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు, ఈ సమావేశంలో మధిర మండల, నవ శకం అధ్యక్షునిగా కూరపాటి సురేష్‌నీ నియమించారు, ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మధిర మండలంలో సురేష్‌ను ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉందని , ప్రజాసేవ చేయాలని, తపన ఎక్కువగా ఉన్న వ్యక్తి ,త్వరలో నవ శకం ఆధ్వర్యంలో మదిర మండలం వ్యాప్తంగా, వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి సురేష్, వేల్పుల పవన్, పగిడిపల్లి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవ కమిటిలో చోటు...!

- మండలం నుంచి ఇరువురు కమిటి సభ్యులు గా నియామకం.
- రామదాసు జన్మస్థలం కు ప్రాధాన్యత పట్ల సంతోషం



**నేలకొండపల్లి, మార్చి 26 ప్రజా జ్యోతి:** భద్రాచలం దేవస్థానం వద్ద జరిగే శ్రీరామనవమి వేడకలు విజయవంతంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ ఉత్సవ కమిటిని ఏర్పాటు చేశారు. మొత్తం 14 మందితో ఉత్సవ కమిటిని నియమించారు. 26 నుంచి 29 వరకు కేవలం నాలుగు రోజుల పాటు ఈ పదవిలో ఉంటారని...శ్రీరామనవమి వేడుకలు శాంతియుతంగా జరిగేలా చూడటానికి ఉత్సవ కమిటిని ఏర్పాటు చేశారు. వీరిలో భక్తరామదాసు జన్మస్థలం (నేలకొండపల్లి మండలం) కు ప్రాధాన్యత కల్పించారు. ఇద్దరు కు స్థానం కల్పించారు. నేలకొండపల్లి కి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రతినిధి, కాంగ్రెస్ నాయకులు 'దోసపాటి చంద్రశేఖర్ కు ఉత్సవ కమిటి సభ్యుడుగా నియమించారు. అదే విధంగా మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు దండా సత్యనారాయణ ను ఉత్సవ కమిటి సభ్యులు గా నియమించారు. అయితే పార్టీకి విధేయులుగా ఉన్న నాయకులకు గుర్తింపు ఇచ్చారని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వ హాయంలో నేలకొండపల్లి కి చెందిన వంగవీటి పెద్ద కృష్ణారావు గత 30 ఏళ్ల క్రితం ట్రస్టు సభ్యులు గా పని చేశారు. తాజాగా తరువాత ఇరువురు ను ఉత్సవ కమిటి సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులుగా నియమితులైన దండా సత్యనారాయణ, శేఖర్ లు మాట్లాడారు....శ్రీరామనవమి కళ్యాణ వేడుక ను దగ్గర ఉండి చేయించేందుకు ఉత్సవ కమిటి సభ్యులుగా నియమించిన ప్రభుత్వం కు, మంత్రులకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. వీరి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. రాజేశ్వరపురంలో దండా సత్యనారాయణ ను యువజన కాంగ్రెస్ నాయకులు పగిళ్ల పృధ్వీ, మాజీ ఉప సర్పంచ్ చిట్యాల రమేష్‌లు ఘనంగా సన్మానించారు.

## రైతు వ్యతిరేక ప్రభుత్వం పై ఉద్యమం తప్పదు

- కొనుగోలు కేంద్రాల పట్ల నిర్లక్ష్యం తగదు.
- కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ కుమార్



**నేలకొండపల్లి, మార్చి 26 ప్రజా జ్యోతి :** రైతు వ్యతిరేక తెలంగాణ ప్రభుత్వం పై క్షేత్ర స్థాయిలో ఉద్యమం తప్పదని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్కుమార్ హెచ్చరించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రైతులకు అనేక హామీలు ఇచ్చారని...అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను విస్మరించారని ఆరోపించారు. పంటలు చేతికొచ్చినప్పటకీ విక్రయించుకునేందుకు కేంద్రాలు లేక అవస్థలు పడుతున్నారని అన్నారు. దళారులు రైతులు వద్ద వారికి ఇష్టం వచ్చిన ధరలకు కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కు బోనస్ తరహా లోనే చెరుకు, మొక్కజొన్న పంటలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతు సమస్యలు పరిష్కరించకుంటే వారి అగ్రహం కు గురికాక తప్పదని హెచ్చరించారు. రైతాంగం వ్యతిరేక విధానాల ను నిరసిస్తూ... దశల వారీగా ఉద్యమాలకు కార్యచరణ ను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ, బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకలకు అంకురార్పణ

- పర్ణశాల క్షేత్రంలో భక్తిశ్రద్ధలతో తలంబ్రాల కోసం వడ్ల దంపుడు కార్యక్రమం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** లోక కల్యాణార్థం ఇంద్రానగర్ పర్ణశాల శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి సన్నాహాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం నాడు పర్ణశాల క్షేత్రంలో కొత్తపల్లి మమత ఆధ్వర్యంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో కల్యాణ తలంబ్రాల కోసం వడ్లు దంచే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకశ్రీరామ నామ స్మరణతో పర్ణశాల పరిసరాలు మారుమోగిపోయాయి. పురాతన సంప్రదాయాన్ని గౌరవిస్తూ రోలు, రోకళ్లకు పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి మహిళలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.యంత్రాలతో కాకుండా, భక్తిభావంతో చేతులతో దంచిన బియ్యాన్ని (దంపుడు బియ్యం) స్వామివారి తలంబ్రాలకు వినియోగించడం ఇక్కడి విశిష్టత.సంప్రదాయ పరిరక్షణ: ఆధునిక కాలంలో యంత్రాల వాడకం పెరిగినప్పటికీ, సీతారాముల కల్యాణం వంటి పవిత్ర కార్యానికి సంప్రదాయ పద్ధతిలో వడ్లు దంచి బియ్యాన్ని తయారు చేయడం విశేషం.మహిళల భాగస్వామ్యం: కొత్తపల్లి మమత నేతృత్వంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని,మంగళ హారతులు పాడుతూ, రామ కీర్తనలు ఆలపిస్తూ ఉత్సాహంగా పసుపు కొమ్ములు దంచారు.విశిష్టత: కల్యాణ మహోత్సవంలో పసుపు కొమ్ములతో తయారు చేసిన పసుపునువినియోగించడం వల్ల లోకానికి శుభం కలుగుతుందని భక్తుల నమ్మకం.ఈ కార్యక్రమంలో బండారిపల్లి ఉమాదేవి, వల్లభినేని ఉష, కోయిని లక్ష్మీ మని, యోగిత,బానోత్ కళావతి, జే స్వరూప రాణి,రమాదేవి,ఉమాదేవి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ "సీతారాముల సేవలో భాగస్వామ్యం కావడం మా పూర్వజన్మ సుకృతం. ప్రతి ఏటా అత్యంత పవిత్రంగా నిర్వహించే ఈ కల్యాణానికి తలంబ్రాలను సిద్ధం చేయడం ఒక మధురమైన అనుభూతి. భక్తులందరూ ఈ మహాత్కార్యంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి" అని కోరారు.

## జగన్నాధపురంలో గ్రామసభ

**చింతకాని మర్చి 26ప్రజా జ్యోతి** మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని సర్పంచ్ తాళ్ళూరి స్వప్న అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామ సభలోని ప్రధానంగా గ్రామ అభివృద్ధి చెందటానికి గ్రామ లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి వివిధ అంశాలపై చర్చించారు. ఈ వేసవి కాలంలోని గ్రామంలోని మంచినీళ్లు సమస్య తలెత్తకుండా, నూతనంగా వాటర్ ప్లాంట్ నిర్మాణం కొరకు, విద్యుత్ దీపాలు, విద్యుత్ స్తంభాలు లేని చోట నిర్మించడం కొరకు, వివిధ అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో... వార్డు సభ్యులు, గ్రామ సెక్రెటరీ, గ్రామ పెద్దలు, ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





## తెలుగుదేశం పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవం

- ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన ఈ నెల 29న తెలుగుదేశంపార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించారు,ఈ సమావేశంలో రామనాథం మాట్లాడుతూ 1982 మార్చి 29న దివంగత నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవం, పేదలు,రైతుల సంక్షేమం కోసం ఈ పార్టీని స్థాపించారని అనతి కాలంలోనే పార్టీ అధికారంలోకి తెచ్చి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎన్టీఆర్ నాటి నుంచి నేటి చంద్రబాబు వరకు బడుగు బలహీన వర్గాల ప్రజలను అభివృద్ధి పరిచిన పార్టీ అని గుర్తు చేశారు, అనంతరం ఖమ్మం పార్లమెంట్ పరిదిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించనున్న కార్యక్రమాలపై అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి లు,ఆయా నాయకులతో చర్చించి జెండా పండుగను కన్నుల పండుగగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండబాల కర్ణాకర్,కేతినేని హరీష్, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, చింతనిప్పు నాగేశ్వరరావు, కన్నేటి పృథ్వీ,నాగండ్ల లక్ష్మణ్, గుండెపిన్ని నాగేశ్వరరావు, రవీందర్, కర్నాటి సీతారాములు, మురళి,బోడేపూడి రవి,కృష్ణమాచారి,యల్లంకి నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ శ్రీ రామా నవమి శుభాకాంక్షలు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జిల్లా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం ప్రకటన విడుదల చేశారు. శ్రీసీతారాముల దీవెనలతో రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని అభిలషించారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంటింటా శ్రీరామనవమి పర్వదినాన్ని, రాములవారి కల్యాణాన్ని వేడుకగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు; ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మం వీడలేదు, అబద్ధం ఆడలేదు; ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయం అని తెలిపారు. ఆ జానకీవల్లభుడి ఆశీస్సులు తెలుగు ప్రజలందరిపై సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తగా భద్రాచల శ్రీ సీతారామ స్వామి దేవస్థాన ఉత్సవ కమిటీలో భాగస్వామ్యులైన సభ్యులు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. అదేవిదంగా గత ప్రభుత్వానికి భిన్నంగా భద్రాచలం శ్రీ సీతారామ దేవస్థానం ,పట్టణ అభివృద్ధికి 586 కోట్లు అంచనా వేసి మొదటి దశలో 351 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు అనుమతులు మంజూరు చేయడం జరిగింది అని, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేసిన దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అందుకు సహకరించిన ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు సహచర మంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముందస్తు జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల నివారణ

- ఇన్స్పెక్టర్ మోహన్ బాబు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక ముందస్తు జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని ఇన్స్పెక్టర్ మోహన్ బాబు అన్నారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా పోలీసుశాఖ రూపొందించిన మూడో వ విడత 'అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని మిర్చి మార్కెట్ లో రైతులకు, ట్రకు డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం,కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం,మద్యం సేవించి నడపడం,సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.

## రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి

- చింతకాని ఎస్సై వీరేంద్ర



**చింతకాని మర్చి 26ప్రజాజ్యోతి** రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని ఎస్సై వీరేందర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగారోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'అరైవ్ అలైవ్' మూడోవ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు చింతకాని మండలంలోని కోదుమూరు గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ దృష్టి ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

## ప్రారంభమైన ఎస్. బి.ఐ. టి ఆరోహన్ 2026 వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఎస్. బి.ఐ. టి కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఆరోహన్ 2026 గోడ పత్రిక ఆవిష్కరణతో ప్రారంభమైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.గురువారం విద్యార్థులు అధ్యాపకుల ఆటపాటలతో లాంఛనంగా వేడుకలు ఆరంభించినట్లు తెలిపారు. ప్రతి ఏటా నిర్వహించే అనవాయితీకి కొనసాగింపుగా ఈ సంవత్సరం కూడా ప్రాజెక్ట్ ఎక్స్ పో, టెక్నికల్ ఈవెంట్స్, సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించబోతున్నట్లు కృష్ణ తెలిపారు.టెక్నికల్ ఫెస్ట్స్ విద్యార్థుల జ్ఞానం, నైపుణ్యాలు, భవిష్యత్తును మెరుగుపరచే ఒక మంచి వేదిక అని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు.విద్యార్థులలోని శారీరిక మానసిక వికాసానికి,సృజనాత్మకతను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయని తెలిపారు. విద్యార్థులతో పాటు కళాశాల అధ్యాపకులు సైతం ఉత్సాహంగా ఆట పాటలలో పాల్గొని కార్యక్రమానికి శోభను చేకూర్చినట్లు కళాశాల వైస్ చైర్మన్ కే.శ్రీచైతన్య తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ 3,4 తారీఖులలో ఆరోహన్ 2026 నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. 3వ తారీఖున ప్రాజెక్ట్ ఎక్స్ పో తో పాటు టెక్నికల్ ఈవెంట్స్ నివరహించి 4వ తారీఖున సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి విభాగం నుండి వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాస్ రావు, డా ఏ. వి. వి.శివ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో చావలి రామరాజు ప్యానల్ ఘనవిజయం



**మధిర ప్రజా జ్యోతి** మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో చావలి రామరాజు ప్యానల్ ఘనవిజయం సాధించింది ఆయన ప్యానెల్ లో పోటీ చేసిన అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూడు ప్రధాన పదవులు చావలి రామరాజు ప్యానెల్ కైవాసం మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో మొత్తం 39 ఓట్లు పోల్ కాగా, అధ్యక్షులుగా పోటీ చేసిన చావలి రామరాజుకి 24 ఓట్లు కావూరి రమేష్ కి 15 ఓట్లు వచ్చాయి. తొమ్మిది ఓట్ల మెజార్టీతో రామరాజు అధ్యక్షులుగా గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా పోటీచేసిన కోట జ్ఞానేశ్ కి 25 ఓట్లు రాగా ఆయన ప్రత్యర్థి పల్లపోతు కృష్ణరావుకి 14 ఓట్లు వచ్చాయి. 11 ఓట్ల మెజార్టీతో కోట జ్ఞానేష్ ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా పోటీ చేసిన సునీతకి 22 ఓట్లు రాగా ఆమె ప్రత్యర్థి భైరవభట్ల వెంకటరమణ కి 17 ఓట్లు వచ్చాయి ఆమె ఐదు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రామరాజు ప్యానెల్ సభ్యులకు పలువురు అభినందనలు తెలియజేశారు

# నేలకొండపల్లిలో అడిషనల్ డీఆర్డీఓ సమీక్ష

- **అభివృద్ధి పనుల వేగవంతానికి ఆదేశం**



**నేలకొండపల్లి, మార్చి 26 ప్రజా జ్యోతి:** మండల కేంద్రమైన నేలకొండపల్లిలో గురువారం అడిషనల్ డీఆర్డీఓ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. నేలకొండపల్లి మరియు ముదిగొండ మండలాల అభివృద్ధి పనుల పురోగతిపై ఆమె సిబ్బందితో చర్చించారు.వ్యాపార ప్రణాళికలు, యూనిట్ గ్రౌండింగ్‌పై దిశానిర్దేశం చేశారు. స్థానిక ఓ.ఎస్.ఎఫ్ బ్లాక్ సిబ్బంది, బిడి ఎస్ పి లు, మెంటార్లు, ఏపీఎంలు మరియు సీసీల మేనేజ్‌మెంట్ కమిటీతో జరిగిన ఈ సమావేశంలో అడిషనల్ డీఆర్డీఓ కీలక సూచనలు చేశారు. ముఖ్యంగాగ్రామీణ ప్రాంతాల్లో వ్యాపార ప్రణాళికల రూపకల్పన, డి.పి. ఆర్ ల తయారీలో ఖచ్చితత్వం, మరియు యూనిట్ గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.పథకాల అమలులో జాప్యం లేకుండా చూస్తూ, క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని ఆమె స్పష్టం చేశారు. అనంతరం, అడిషనల్ డీఆర్డీఓ స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో దివ్యాంగులు నిర్వహిస్తున్న స్త్రీ జిరాక్స్ సెంటర్' ను సందర్శించారు. దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. వారి ఆత్మవిశ్వాసాన్ని అభినందిస్తూ, తోటి వారికి వారు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీపీఎం శ్రీనివాస్, సీసీ నవీన్, నేలకొండపల్లి ఏపీఎం సురేందర్, సీసీ పెరుగు మల్లయ్యతో పాటు రెండు మండలాలకు చెందిన అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన రాజ్యసభ సభ్యులను హైదరాబాదులో కలిసిన కట్ల సంతోష్



**ఖమ్మం వైరా మార్చి 26 ప్రజా జ్యోతి** ఇటీవల నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు ఏమిరెడ్డి నరేందర్ రెడ్డిని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ హైదరాబాదులో కలుసుకున్నారు. బుధవారం రాత్రి తాజ్ కృష్ణాలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఇచ్చిన ఇందులో వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ తో కలిసి సంతోష్ విందులో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పరిచయం చేయగా, రాజ్యసభ సభ్యులు కట్ల సంతోష్ ని ఆప్యాయంగా పలకరించి, నిజాయితీగా ప్రజలకు సేవచేసి పదవి గౌరవాన్ని పెంచాలని సూచిస్తూ, అభినందించారు.

# దౌర్జన్యంగా దివ్యాంగురాలు షాపును ఖాళీ చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- **ఆధార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్..**





**వేంసూర్ మార్చి 26 ప్రజాజ్యోతి** బ్రతుకు జీవనం కోసం దివ్యాంగురాలైన ఓ నిరుపేద కుటుంబం పండ్ల దుకాణం పెట్టుకొని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో ఓ ఇంటి యజమాని ఆ దుకాణాన్ని తొలగించాలని ఇబ్బందులకు గురి చేయటం సరైనది కాదని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా వేంసూరు మండలం మర్లపాడు గ్రామంలో తుంగ లక్ష్మయ్య, విజయలక్ష్మి అనే దివ్యాంగురాలు పండ్ల దుకాణం పెట్టుకొని మర్లపాడులో జీవనం సాగిస్తుంది. గత ఏడేళ్లుగా ప్రభుత్వ రహదారి పక్కన షాపును ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని వెలదీస్తుంది. దీంతో ఆ షాపు పక్కన ఉన్న ఇంటి యజమాని పండ్ల దుకాణాన్ని తొలగించాలని వారిపై దౌర్జన్యం చేయటం సరైనది కాదన్నారు. దివ్యాంగురాలైన ఆమె కుటుంబ పోషణ కోసం రోడ్డుపై షాప్ పెట్టుకుంటే అది చూసి ఓర్వలేక పేద కుటుంబాన్ని ఇలా చేయడం ఆ యజమానికి తగదని పేర్కొన్నారు. రెక్కాడితే డొక్కాడని ఆ కుటుంబానికి అండగా ఉండాల్సిన కొందరు పోలీసు అధికారులు వినతిపత్రం అందించినప్పటికీ కూడా పట్టించుకోకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ఇప్పటికైనా దివ్యాంగురాలు కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టకుండా అధికారులు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో దివ్యంగురాలు తరపున కలెక్టర్ ను కలిసి యజమానిపై చర్యలు తీసుకునే విధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు కొమ్ము విజయకుమార్ బాధితులు తుంగ.లక్ష్మయ్య తుంగ విజయలక్ష్మి.ఆయన వెంట పలువురు ఆధార్ పార్టీ నాయకులు ఉన్నారు.

# తిర్లాపురం గ్రామంలో ఉపవాస దీక్ష ప్రార్థనలు విజయవంతం

- **గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**






**చింతకాని మార్చి 26 ప్రజాజ్యోతి ప్రతినిధి:** మండల పరిధిలో ఉన్న తిర్లాపురం గ్రామం ఆర్.సి.యం చర్చిలో నాగులవంచ విచారణ గురువులు రఫెల్ ఫాదర్ ఆధ్వర్యంలో ఉపవాస దీక్ష కూడిక మరియు గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం గురువారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాగులవంచ విచారణ గ్రామాల పెద్ద ఎత్తున ప్రజలు, మరియు రెడ్డిగూడెం విచారణ గురువులు మనోజ్ ఫాదర్ వత్సవాయి విచారణ గురువులు జోషి బాబు ఫాదర్ ఈ ఉపవాస దీక్ష కూడికకు హాజరు కావడం విశేషం. విచారణ గురువులు మాట్లాడుతూక్రైస్తవ విశ్వాసంలో ఉపవాస ప్రార్థనలు మరియు అన్నదానం (దానధర్మాలు) ఆధ్యాత్మిక జీవితంలో కీలకమైన భాగం. ఇవి కేవలం ఆకలితో ఉండటం లేదా ఆహారం పెట్టడం మాత్రమే కాదు, దేవునితో గడిపే సమయంగా మరియు ఇతరులను ప్రేమించే చర్యగా పరిగణించబడతాయి. ఉపవాస ప్రార్థనలు అర్థం ఉపవాసం అంటే దేవుని సన్నిధిలో గడపడానికి, ఆధ్యాత్మిక పునరుద్ధరణ కోసం ఆహారానికి దూరంగా ఉండట లక్ష్యం మోషే, యేసు ప్రభువుల మాదిరిగా, తపస్సు మరియు ప్రార్థన ద్వారా దేవునికి దగ్గరవ్వడం. ముఖ్యంగా లెంట్ కాలంలో, ప్రార్థనతో పాటు ఉపవాసాన్ని పాటిస్తారు. మనుషులకు కనబడాలని కాకుండా, హృదయపూర్వకంగా దేవుని సన్నిధిలో గడపాలి.అన్నదానం దానధర్మాలు / ప్రాముఖ్యత: ఇది ఉపవాసం మరియు ప్రార్థనతో పాటు మూడు ముఖ్యమైన ఆధ్యాత్మిక స్తంభాలలో ఒకటి.ఆశయం ఆకలితో ఉన్నవారికి, అవసరంలో ఉన్నవారికి ఆహారం అందించడం ద్వారా క్రీస్తు ప్రేమను చాటడం.నిస్వార్థం నిస్వార్థత మరియు దాతృత్వాన్ని అలవర్చుకోవడానికి, అలాగే ఆధ్యాత్మిక పునరుద్ధరణలో భాగంగా అన్నదాన కార్యక్రమాలు చేపడతారు. ఉపవాస ప్రార్థనలు మరియు అన్నదానం దేవుని పట్ల భక్తిని, తోటివారి పట్ల కరుణను వ్యక్తపరిచే మార్గాలు.ఉపవాస ప్రార్థనలు లేదా అన్నదాన కార్యక్రమాల గురించి నిర్దిష్టంగా దేని గురించి తెలుసుకోవాలనుకుంటున్నారు.ఈ కార్యక్రమం లో దీక్ష బ్రదర్, సిస్టర్స్, సంఘస్తులు, పంతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా



**ముదిగొండ మార్చి 26( ప్రజా జ్యోతి )**కొనుగోలు కేంద్రం ద్వారా ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం,రైతు సంఘం ఆధ్వర్యంలో తాహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం మాట్లాడుతూ 25 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని నిబంధనను తొలగించాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు మొక్కజొన్నలు కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు.అనంతరం సమస్యలతో కూడిన వినత పత్రాన్ని ఆర్ఐ కళ్యాణ్ కు అందజేశారు.ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శి కందుల భాస్కరరావు,కోలేటి ఉపేందర్ రావు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య, సిపిఎం నాయకులు టీఎస్ కళ్యాణ్, మంకెన దామోదర్, పయ్యావుల పుల్లయ్య, మెట్టెల సతీష్, చెరుకూరి ఉపేందర్,రైతు సంఘం నాయకులు యలమద్ది శ్రీనివాసరావు,పుచ్చకాయల రమేష్,తోటకూరి పాపారావు ముదిగొండ గ్రామ సర్పంచ్ కట్టకూ రి ఉపేందర్,కొండమీది రఘుపతి,తోటకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# శ్రీ గజగిరి లక్ష్మి నరసింహ స్వామి కొదండ రామచంద్ర స్వామి దేవస్థానా మకు నూతన కమిటీ నియామకం



**చింతకాని మర్చి 26ప్రజాజ్యోతి** నాగులవంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం,చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు & మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు సిఫారసు మేరకు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యులు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, నాగులవంచ రెవిన్యూ పరిధి లోని శ్రీ గజగిరి లక్ష్మీ నరసింహ స్వామి ( సీతంపేట ) మరియు శ్రీ కోదండ రామాచంద్ర స్వామి వారి దేవస్తానం కు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ట్రస్ట్ బోర్డు కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.పాలకవర్గ సభ్యులు: ఏటుకూరి శిరీష,వెగ్గలం పాండు రంగాచారి,పడిశాల మైసయ్య,వేముల కృష్ణ,వెచ్చ మంగయ్య,సిరిసాని రమణ ప్రసాద్,ముత్తినేని వెంకటేశ్వర్లు.ఈ సందర్భంగా దేవాలయ పాలకవర్గంలో స్థానం కల్పించినందుకు ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్కకు పాలకవర్గ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.